క్లుప్తంగా

ఎన్‌ఎంయూఏ ఉద్యోగుల ఆందోళన


డిపో ముందు ఆందోళన చేస్తున్న ఎన్‌ఎంయూఏ ఉద్యోగులు

నర్సీపట్నం: సమస్యలపై నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ (ఎన్‌ఎంయూఏ) ఉద్యోగులు గురువారం భోజన విరామ సమయంలో స్థానిక డిపో డీఎం కార్యాలయం గేటు వద్ద ఆందోళన చేపట్టారు. జోనల్ జాయింట్ సెక్రటరీ జి.శంకర్రావు మాట్లాడుతూ సస్పెన్షన్ అయిన ఉద్యోగులకు అదే డిపోలో పోస్టింగ్ ఇవ్వాలన్నారు. ఓఆర్ తక్కువ వస్తుందని ఒక డిపో వెహికల్‌ను వేరే డిపో సిబ్బందితో బదిలీ చేసే విధానం విడనాడాలన్నారు. అర్హత కలిగిన వారికి స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్లు వెంటనే కలపాలన్నారు. డే ఔట్, నైటు ఔట్ అలవెన్సు శాలరీతో కలిపి ఇవ్వాలన్నారు. డిపో అధ్యక్ష, కార్యదర్శులు శంకరావు, సెక్రటరీ నారాయణ, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

సత్తిబాబు మృతి పార్టీకి తీరని లోటు

విప్ కరణం ధర్మశ్రీ


మృతుడి కుటుంబీకులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ధర్మశ్రీ, ఎంపీపీ శ్రీనివాసరావు

రోలుగుంట: వైఎస్సార్‌సీపీ కార్యకర్త నక్కా సత్తిబాబు లేని లోటు పార్టీకి తీరని లోటని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. జె.నాయుడుపాలెం గ్రామానికి చెందిన సత్తిబాబు రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న విప్ ధర్మశ్రీ ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావుతో కలిసి మృతుడు కుటుంబీకులను పరామర్శించారు. అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సర్పంచ్ బగుడు వెంకటరమణ, మాజీ ఎంపీటీసీ నక్కా రమణ, రోలుగుంట పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ శానాపతి సత్తిబాబు తదితరులున్నారు.

సీతయ్యపేటలో మహా కుంభాభిషేకం


మహా కుంభాభిషేకంలో పాల్గొన్న భవానీ భక్తులు

బుచ్చెయ్యపేట: శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ఐదో రోజు సీతయ్యపేటలో దుర్గామల్లేశ్వర అమ్మవారు ప్రత్యేక అలంకరణలో గురువారం భక్తులకు దర్శనమిచ్చారు. అంతకుముందు అమ్మవారికి నిర్వహించారు. వడ్డాదిలో భ్రమరాంబిక సహిత మల్లికార్జునస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

ఖాదీ వస్త్రధారణ ఆరోగ్యకరం


ఖాదీవస్త్రాల ప్రదర్శనలో అధ్యాపకులు

చోడవరం రూరల్: ఖాదీ వస్త్రాలను వినియోగించడం ఆరోగ్యదాయకమని, వాటి కొనుగోలు ద్వారా చేనేతదారులను ఆర్థికంగా ఆదుకోవచ్చని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పి.కిరణ్‌కుమార్ తెలిపారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాదీ దినోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక వస్త్ర వ్యాపారి పసుమర్తి సాంబశివరావు ఆధ్వర్యంలో ఇక్కడ ఏర్పాటు చేసిన ఖాదీ ఎగ్జిబిషన్‌ను ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ మూడు యూనిట్ల విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఖాదీ వస్త్రధారణ, కొనుగోలు పట్ల ఆసక్తి చూపాలని సూచించారు. సీనియర్ అధ్యాపకుడు జి.సత్యనారాయణ రూ.2 వేలు విలువైన ఖాదీ వస్త్రాలను కొనుగోలు చేసి వస్త్రవ్యాపారిని ప్రోత్సహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ల పీవోలు వి.రత్నభారతి, బి.పిచ్చమ్మ. డి.మాల్యాద్రి, ఉపన్యాసకులు సిహెచ్.సుధీర్, ఎస్ఎం.రఫీయుద్దీన్, ఐ.వి.సత్యవతి, లక్ష్మీమంగమ్మ, వి.అప్పలనాయుడు, టి.రాధాకృష్ణ పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష దేశానికి ఆదర్శం

- డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు, విప్ ధర్మశ్రీ, ఎమ్మెల్యే గణేష్
- గ్రామాల్లో ఉచితంగా అందుతున్న వైద్య సేవలు


నాతవరం: యం.బి.పట్నం సురక్ష శిబిరానికి పోటెత్తిన రోగులు


దేవరాపల్లి: కలిగొట్లలో పౌష్టికాహార స్టాల్స్‌ను పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు


రావికమతం: రోగులకిచ్చే మందులను పరిశీలిస్తున్న విప్ ధర్మశ్రీ


నర్సీపట్నం: రక్త పరీక్షలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్


నాతవరం: మదర్‌థెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న తహసీల్దార్, ప్రజాప్రతినిధులు

దేవరాపల్లి: ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్న సంకల్పంతో సీఎం వైఎస్. జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. గురువారం కలిగొట్లలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన పర్యవేక్షించారు. హెల్త్ క్యాంప్‌లోని మందుల వివరాలను, వైద్య పరీక్ష కేంద్రాన్ని, రోగుల వివరాల నమోదును పరిశీలించారు. వైద్య సేవలకు కోసం వచ్చిన వృద్ధులను ఆప్యాయంగా పలకరించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లలో ఆహార పదార్థాలను రుచి చూశారు. అనంతరం మాట్లాడుతూ టీడీపీ హయాంలో పూర్తిగా నిర్వీర్యమైన ప్రభుత్వ ఆస్పత్రులకు పూర్వ వైభవం తీసుకురావడంతోపాటు ప్రజారోగ్యానికి నిండైన భరోసా కల్పించారన్నారు. జెడ్పీటీసీ కర్రి సత్యం, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బూరె బాబూరావు, సర్పంచ్ గొర్రుపోటు సుధారాణి, ఎంపీటీసీ రుత్తల లక్ష్మీ, పంచాయతీ సెక్రటరీ ప్రసాద్ పాల్గొన్నారు.

విజయవంతంగా జగనన్న ఆరోగ్య సురక్ష

రావికమతం: గ్రామాల్లోనే స్పెషలిస్ట్ వైద్యులతో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగించుకోవాలని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. గురువారం మరుపాకలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన సందర్శించారు. వైద్య సేవలు ఎలా ఉన్నాయో పరిశీలించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార ఉత్పత్తుల స్టాల్‌ను పరిశీలించారు. రోగులకు అందిస్తున్న మందులను తనిఖీ చేశారు. 418 మంది వివిధ సమస్యలతో ఈ శిబిరానికి హాజరయ్యారు. వారందరికీ బీపీ, సుగర్ చెక్ చేసి, ఈసీజీ పరీక్షలు చేసి మందులందించారు. ప్రత్యేక వైద్య నిపుణులు ప్రవీణ్, పిల్లల వైద్యనిపుణురాలు ప్రియాంక, రావికమతం పీహెచ్‌సీ వైద్యాధికారులు దుర్గాప్రసాద్, మోహినీసురేఖ, విజయ్‌రాజ్‌కుమార్ రోగులకు సేవలందించారు.

ప్రజల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ లక్ష్యం

నర్సీపట్నం: ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. బలిఘట్టం అర్బన్ పీహెచ్‌సీ పరిధి శారదానగర్‌లో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. రోగుల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్షతో ఇంటి ముగింటకే వైద్య సేవలు తీసుకువచ్చారన్నారు. మెడికల్ ఆఫీసర్ మాధుర్య, ఆర్థోపెడిక్ డాక్టరు హనుతేజ, మరో ఇద్దరు వైద్యులు వైద్య సేవలందించారు. మున్సిపల్ కమిషనర్ పి.రవికుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ డా.ప్రశాంతి, వార్డు కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి, కర్రి చైతన్య, పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, అయ్యరక కార్పొరేషన్ డైరెక్టర్ కర్రి శ్రీనువాసరావు, మున్సిపల్ సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను పాల్గొన్నారు.

గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు...

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గురువారం మెట్టపాలెంలో తహసీల్దార్ అన్నాజీరావు ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. హెల్త్ క్యాంపును ఎంపీపీ సుర్ల రాజేశ్వరి పరిశీలించారు. వైద్య నిపుణులు ప్రజలకు బీపీ, సుగర్, కంటి, రక్త తదితర పరీక్షలు చేశారు. రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 300 మందికి వైద్య సేవలందించారు. పార్టీ మండలాధ్యక్షుడు సుర్ల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ తాతబాబు, సీనియర్ నాయకులు తాతాజీ, సీతారాం పాల్గొన్నారు.

మాడుగుల: జగనన్న ఆరోగ్య సురక్ష నేడు పేదల పాలిట వరంగా మారిందని ఎంపీపీ వేమవరపు రామధర్మజ, వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్ అన్నారు. గురువారం స్థానిక ఆర్‌సీఎం బాలికోన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించి పరిశీలించారు. వైద్యాధికారులు కె. లీలాప్రసాద్, ఎల్.వి.వి.ఎస్ ప్రసాద్‌పాత్రుడు, కె.సంతోష్‌కుమార్, కె. రేవతి వై.నాగదివ్య రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ సీడీపీవో శ్రీదేవి ఆధ్వర్యంలో పౌష్టికాహార స్టాళ్లను ప్రదర్శించారు. తహసీల్దార్ పీవీ రత్నం, ఎంపీడీవో మీనాకుమారి, వైద్య సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్ శ్రీనువాస్, కె.నీలాంబరం, శంకర్, ఏఎన్ఎం, పైడితల్లి, శ్రీలత పాల్గొన్నారు.

గొలుగొండ: జోగుంపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 290 మంది రోగులను వైద్యాధికారి శ్యామ్, తదితర వైద్య సిబ్బంది పరీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గజ్జలపు మణికుమారి మాట్లాడుతూ కార్యక్రమంతో గ్రామాల్లో వేలాది మంది పేదలకు నూరుశాతం వైద్య సేవలందుతున్నాయన్నారు. ఎంపీడీవో డేవిడ్‌రాజు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ జక్కు నాగమణి, సర్పంచ్ జువ్వల లక్ష్మీ పాల్గొన్నారు.

కె.కోటపాడు: గుల్లేపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంతోపాటు హిమగిరి కాలనీ నుంచి 337 మంది రోగులను చౌడువాడ పీహెచ్‌సీ వైద్యాధికారులు నిర్మల, సుబ్రహ్మణ్యం పరీక్షించి ఉచితంగా మందులు ఇచ్చారు. సర్పంచ్ బండారు దేముళ్లు, పంచాయతీ కార్యదర్శి సౌజన్య పాల్గొన్నారు.

నాతవరం: యం.బి.పట్నంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి రోగులు పోటెత్తారు. 532 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ముందుగా మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలో ఈ కార్యక్రమం చివరి రోజు కావడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు కేక్ కట్ చేశారు. అనంతరం ఐసీడీఎస్ అధికారులు ప్రదర్శించిన పౌష్టికాహార స్టాళ్లు విశేషంగా ఆకట్టుకున్నాయి. తహసీల్దార్ ఎస్.ఎస్.వి. శ్రీనివాస్ నాయుడు, సర్పంచ్ కాళ్ల ఝాన్సీరాణి, ఎంపీటీసీ సభ్యురాలు పల్లి భవాని, మండల సచివాలయ కన్వీనర్ అడిగర్ల నాయుడు, ఎంఈవో కామిరెడ్డి వరహాలబాబు, ఎ.శరభవరం, వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కర్రి వెంకటరమణ, హైస్కూల్ కమిటీ చైర్మన్ ఆర్.రమణ, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ చినబాబు, పంచాయతీ కార్యదర్శి శ్రీను, వైద్యాధికారులు మల్లికార్జునరావు, రాజేష్‌నాయుడు పాల్గొన్నారు.

మాకవరపాలెం: తూటిపాలలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 360 మందికి వైద్య సేవలు అందించారు. వీరిలో 10 మందికి మెరుగైన చికిత్సలు అవసరమని వైద్యులు గుర్తించారు. విద్యాశాఖ, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లతోపాటు వైద్య శిబిరాన్ని ఎంపీపీ రుత్తల సత్యనారాయణ పరిశీలించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపీడీవో అరుణశ్రీ, ఎంఈవో లక్ష్మి, సర్పంచ్‌లు జి.ప్రసాదరావు, బుద్దా రమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు పెట్ల భద్రాచలం, రాజు, వొబ్బలరెడ్డి రమణ పాల్గొన్నారు.


రావికమతం: రోగిని పరీక్షిస్తున్న వైద్య నిపుణుడు ప్రవీణ్

చోడవరం/బుచ్చెయ్యపేట: అనారోగ్యాలతో బాధపడుతున్న అనేక మంది రోగులకు జగనన్న ఆరోగ్య సురక్ష ఎంతగానో ఉపయోగపడిందని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. చోడవరం మండలం గోవాడలో ఏడుగురు వైద్యులు 468 మందిని పరీక్షించారు. బుచ్చెయ్యపేట మండలం పీపీ అగ్రహారంలో 305 మంది రోగులను వైద్యులు సుగుణ, కిరణ్‌కుమార్, శకుంతల పరీక్షించారు. ఆయా శిబిరాలను విప్ ధర్మశ్రీ పరిశీలించారు. వైఎస్సార్‌సీపీ వైద్యుల విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బండారు సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ ఏడువాక సత్యారావు, ఎంపీపీలు గాడి కాసు, జాగవరపు నాగేశ్వరదేవి, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవోలు శ్యామ్‌సుందర్, సువర్ణరాజు, ఈవోపీఆర్డీ చైతన్య, సర్పంచ్ ఇందలి కోటేశ్వరరావు, వైస్ సర్పంచ్ మైదాన రాజు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, మండల సచివాలయ కన్వీనర్ పతివాడ అప్పారావు, మండలాధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు, మాజీ జెడ్పీటీసీ బొడ్డేడ సూర్యనారాయణ పాల్గొన్నారు.


మాడుగుల: శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ రామధర్మజ, వైద్యాధికారులు


కె.కోటపాడు: కంటి పరీక్షలను వృద్ధురాలికి చేయిస్తున్న సర్పంచ్ దేముళ్లు


గొలుగొండ: రోగులను పరీక్షిస్తున్న వైద్యులు


నర్సీపట్నం: రోగులకు కేస్ షీట్ అందజేస్తున్న ఎంపీపీ సుర్ల రాజేశ్వరి


మాకవరపాలెం: తూటిపాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎంపీపీ

అంగన్‌వాడీ సిబ్బంది తీరుపై ఆగ్రహం

వాడీవేడిగా మండల సర్వసభ్య సమావేశం

కె.కోటపాడు: మండల సర్వసభ్య సమావేశం వాడీవేడిగా సాగింది. ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ అధ్యక్షతన గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో అంగన్‌వాడీ సిబ్బంది తీరుపై పలువురు సభ్యులు నిలదీశారు. వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పెన్సిళ్లతో లబ్ధిదారుల హాజరు నమోదు తగదన్నారు. దీనిపై ఐసీడీఎస్ పీవో మంగతాయారు స్పందించి ఈ విషయంలో కార్యకర్తలకు షోకాజ్ నోటీసులను ఇవ్వడంతోపాటు వేతనాల్లో కోత విధిస్తామని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో లబ్ధిదారులు వివరాలను స్థానిక పంచాయతీ కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని పీవోకు ఎంపీపీ సూచించారు. చౌడువాడ జెడ్పీ పాఠశాలకు కూతవేటు దూరాన ఉన్న మద్యం షాపు తరలించాలని వైస్ ఎంపీపీతోపాటు సర్పంచ్ దాడి ఎరుకునాయుడు ఎంఈవో సత్యనారాయణ దృష్టికి తీసుకువచ్చారు. డిప్యూటీ సీఎం సహకారంతో మండలంలో పూర్తి స్థాయిలో అభివృద్ధి జరుగుతుందని జెడ్పీటీసీ ఈర్లె అనురాధ తెలిపారు. ఎంపీటీసీ కె.శచీదేవి, తహసీల్దార్ జె.రమేష్‌బాబు, అధికారులు వెంకటలక్ష్మి, అల్లు శ్వేత, పి.గంగునాయుడు, అప్పలరాజు, ప్రసాద్, వైస్ ఎంపీపీ లెక్కల నాగ విజయలక్ష్మి, చీపురపల్లి అచ్చిబాబు, వంటాకు నారాయణమ్మ, లెక్కల గౌతమి, వర్రి రామునాయుడు, నెక్కల గోపి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ జగన్‌మోహన్, జెడ్పీటీసీ అనురాధ

ప్రాతఃస్మరామి లలితా!


దేవరాపల్లి ఆంధ్రవీధిలో మహా చండీదేవిగా దర్శనమిచ్చిన దుర్గాదేవి


చీడికాడ మండలం అప్పలరాజుపురంలో మహచండీదేవిగా లలితాదేవి


మాడుగుల దేవీ ఆలయంలో మహాలక్ష్మి అవతారంలో దర్శనమిస్తున్న దేవీతల్లి


రావికమతం మండలం కొత్తకోట దుర్గాదేవి ఆలయంలో లలితా త్రిపుర సుందరిగా దర్శనమిచ్చిన దుర్గమ్మ

దేవీ శరన్నవరాత్రోత్సవాలు శోభాయమానంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఐదో రోజు గురువారం వివిధ ఆలయాల్లో దుర్గాదేవి అమ్మవారు పలు రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. మాడుగులలో దుర్గాదేవిని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, ఎంపీపీ వేమవరపు రామధర్మజ, తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు దర్శించుకున్నారు. వంటర్లపాలెం తాచేరు నది ఒడ్డున కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక కుంకుమ పూజలు చేశారు.

- మాడుగుల/మాడుగుల రూరల్/దేవరాపల్లి/రావికమతం

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నర్సీపట్నం: విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం శుక్రవారం డివిజన్ పరిధిలోని సరఫరా నిలుపుదల చేస్తున్నామని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.డి.వి.రామకృష్ణ తెలిపారు. పాయకరావుపేట, పెద్దాపురం 132 కేవీ లైన్‌లో మరమ్మతులు జరుగుతున్నాయన్నారు. ఫలితంగా పెదబొడ్డేపల్లి, బలిఘట్టం, మాకవరపాలెం, రోలుగుంట, కోటవురట్ల, నాతవరం, పాములవాక, కన్నూరుపాలెం, గొలుగొండ, ఏటిగైరంపేట, కె.డి.పేట సబ్‌స్టేషన్ల పరిధిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు త్రీఫేస్ ఉంటుందన్నారు. ప్రధానంగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

సంక్షేమం కొనసాగాలంటే జగనే సీఎం కావాలి

- గత ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీల దోపిడీ
- జైతవరంలో ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే.. సమావేశంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

మాడుగుల రూరల్: పార్టీ పిలుపు మేరకు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా అందించిన సంక్షేమం, అభివృద్ధిని వివరించాలని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. ఇదే అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే రాష్ట్రానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో అవసరమని వివరించాలని సూచించారు. పార్టీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు అధ్యక్షతన గురువారం చీడికాడ మండలం జైతవరంలో ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే.. సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, ప్రజా ప్రతినిధులకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాల మంజూరులో జన్మభూమి కమిటీలు, టీడీపీ నాయకులు ప్రజలను నిలువు దోపిడీ చేశారన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో అటువంటి వాటికి చరమగీతం పాడారన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నియోజకవర్గంలో ఇంటింటికీ వెళ్లినప్పుడు ప్రజలు ఎంతో మంది తమతో మనస్సు విప్పి మాట్లాడారని, గత ఎన్నికల్లో ఓటు వేయకపోయినా, వివక్ష లేకుండా పింఛను అందజేస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో అండగా నిలుస్తామని ఎంతో మంది వృద్ధులు తనతో అన్నారని గుర్తు చేశారు.


జైతవరం సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు


సమావేశానికి హాజరైన ప్రజా ప్రతినిధులు, వలంటీర్లు, గృహసారథులు, కన్వీనర్లు

నియోజకవర్గ టీడీపీ నాయకుల విమర్శలు అర్థరహితం

నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో రహదారులు నిర్మిస్తే, గుంతలు ఉన్నాయని టీడీపీ నాయకులు విమర్శించడం గురిగోవింద చర్యన్నారు. అమెరికాలో వెలగబెట్టే మరో వ్యక్తి ఇక్కడ నియోజకవర్గ ఎల్లలూ తెలియవని, అటువంటిది తన కుమార్తెను రాజీనామా చేయాలని సవాల్ విసరడం హాస్యాస్పదమన్నారు. ముందుగా మహానేత రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నియోజకవర్గ పరిశీలకుడు ఉరుకూటి అప్పారావు, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఈర్లె అనురాధ, మండల సచివాలయాలు కన్వీనర్ ఈర్లె చైతన్య, ఎంపీపీ కురచా జయమ్మ, జెడ్పీటీసీ లాలం శారదా వరలక్ష్మి, వైస్ ఎంపీపీ కిముడు చిన్నమ్మలు, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు యర్రా అప్పారావు, సర్పంచ్ కురచా సత్యవతి గోవింద, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జులు ఎం. సన్నిబాబు, నందారపు రమణబాబు, పార్టీ సీనియర్ నాయకులు సుంకర శ్రీనివాసరావు, పి.సతీష్‌వర్మ పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాల్లో పశుగ్రాస విత్తనాలు

పాడేరు డివిజన్ పశువైద్యశాఖ ఉప సంచాలకుడు నరసింహులు


రికార్డులను తనిఖీ చేస్తున్న ఉప సంచాలకుడు

మాడుగుల రూరల్: పశువైద్యశాలలను పాడేరు డివిజన్ ఉప సంచాలకుడు డాక్టర్ సిహెచ్. నరసింహులు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పశు వైద్యశాలల్లో రికార్డులను పరిశీలించారు. మాడుగుల, చీడికాడ మండలాల్లో పశువైద్యశాలలు, ఆర్బీకేల పనితీరును మాడుగుల పశు వైద్యశాఖ ఏడీఏ వి.చిట్టినాయుడును అడిగి తెలుసుకున్నారు. కాకిజొన్న విత్తనాలు ఐదు కిలోలు రూ.460 కాగా, సబ్సిడీ రూ.345 పోను రూ.115 రైతు చెల్లించాలని, అలసందలు మూడు కిలోలు రూ.295.50 పైసలు కాగా, సబ్సిడీ రూ. 222 పోను రూ.74 చెల్లించాలన్నారు. లైవ్‌స్టాక్ సహాయకురాలు సౌజన్య, డేటా ఆపరేటర్ దేముడు, ల్యాబ్ టెక్నీషియన్ కుమారి పాల్గొన్నారు.